


# అమెరి"కలకలం" కథలు

## – వంగూరి చిట్టెన్ రాజు



**3**

# మొట్ట మొదటి "యూతు" సాహిత్య సమ్మేళనం

అదేమిటో తెలియదు కానీ, అప్పుడప్పుడు నాకు భలే ఆలోచనలు వస్తూ ఉంటాయి. ఎందుకో తెలియదు కానీ అవి కూడా అప్పుడప్పుడు వక్రమార్గంలోనే వస్తూ ఉంటాయి. అంటే, దేని మీద్దైనా ఒళ్ళు మండితే, ఆ మంటలోంచి మంచి ఆలోచన వస్తుంది. ఇలాంటి తరహా విచిత్రమే ఒక ఏడాది క్రితం అర్ధరాత్రి మా క్వీన్ విక్టోరియా టేంకిజెల్ల సత్కార కార్యక్రమ సమయంలో జరిగింది.

అసలు ఏం జరిగిందంటే, సుమారు ఆరునెలల క్రితం ఒకానొక రాత్రి యధాప్రకారం ఇంచుమించు ఒకే పేరుతో అమెరికాలో ప్రసారం అయ్యే రెండు టీవీ చానెల్స్ లోనూ ఒకే సమయంలో వచ్చే చర్చా వేదికలు చూశాను. ఆ రోజు పేపర్లలో వచ్చిన "వార్తల విశ్లేషణ" అని వాళ్ళు అంటారు కానీ, నిజానికి అవి రాజకీయ పరస్పర దూషణా మరియు స్వీయ ప్రేలాపన కార్యక్రమాలే!. రిమోట్ ని ఎడా పెడా వాడేస్తూ....ఒక చానెల్ నుంచి మరో చానెల్ కి మార్చేస్తూ ఈ కార్యక్రమాలని చూసి విచారపడడం కూడా నాకు అలవాటే. ఈ రెండు కార్యక్రమాలూ నిర్వహించే ఏంకర్ల పేరు కూడా ఇంచుమించు ఒకటే. ఒకాయన పేరు ఒకటో కృష్ణుడు, రెండో ఆయన రెండో కృష్ణుడు. ఆ రోజు కార్యక్రమం ఈ క్రింది విధంగా జరిగింది. ఒకటో కృష్ణుడు సాధారణంగా ఒక ప్రశ్న వేసి, అవతలై వాడు నోరు విప్పేలోపుగా తనే సమాధానాలు, తన అభిప్రాయాలు చెప్తూ ఉంటాడు. తన గొంతు, తన అభిప్రాయాలూ అంటే ఆయనకి చాలా ఇష్టం అని స్పష్టంగానే తెలుస్తుంది.. ...నా లాగే! ఇక రెండో కృష్ణుడు గారి టెక్నిక్ వేరు. అవతలి వాడు ఘాటిగా అరిస్తే, మిగిలిన వారికి కూడా అంతకంటే ఘాటిగా అరవడానికీ, అందరూ కలిసి మెలిసి సంఘీభావంతో అరవడానికీ అవకాశం ఇచ్చి ఆనందపడుతూ ఉంటాడు.

ఆరు నెలల క్రితం నాటి ఒక చానెల్ లో కార్యక్రమంబెట్టిదనిన:

ఒ. కృ (ఒకటో కృష్ణుడు): ఇవాళ్టి పత్రికలో వచ్చిన వార్తా కథనాల ప్రకారం రాహుల్ గాంధీ మన రాబోయే ప్రధాన మంత్రి అంటాను. మరి మీరేమంటారు గులాబీ కండువా గారూ?

తనని అడగక పోయినా తక్షణం స్పందిస్తూ...ప. కం గారు (పసుపు కండువా): రాహుల్ చాలా చిన్న యూతు... అనుబవం తక్కువ...పెదాని మంత్రి అంత చిన్న యూతుకి ఇవ్వడం దేశద్రోహం.....అదే మా చంద్ర బాబు సుదీర్ఘ అనుబవంతో ఇప్పుడు అడుగు తూచి అడుగు వేస్తూ మీ కోసం వస్తున్నారు...డ. డా...డబా. డబా...

ఒ.కృ: నేను అనేదేమిటంటే....అసలు రాహుల్ యూతా కాదా...నా ఒపినియన్ ఏమిటంటే...ముఫై ఐదేళ్ళ లోపు వాళ్ళనే యూతు కింద పరిగణించాలి. మీరేమంటారు మూడు రంగుల కండువా గారూ...

(మూ. కం) గారు: మా యూతు నేత రాహుల్ గారికి వెనకాల ఉన్న సోనియా గారి అనుభవం చాలదా?...పైగా ఇందాకా ప.కం. గారు విమర్శించినట్టు మా రాహుల్ చిన్న యూతు కాదు...పెద్ద యూతే...ఆయన వయసు నలభై దాటే ఉంటుంది....ఆయన గెడ్డంలో ఒక తెల్ల వెంట్రుకని నేను మొన్ననే గమనించి ఆయనకి నా అభినందనలు తెలియజేశాను.

అప్పటికి నోరు పెగిలిన గు.కం గారు: మా కేసీఆర్ గారి తనయుడు మరియు కుమార్తె ఇద్దరూ కూడా అసలు సిసలు యూతు పెతినిదులే. ఇద్దరూ అమెరికాలో చదువుకున్నారు కాబట్టి అక్కడి ఆరోగ్య విధానాల వలన ఇంకా మరీ యూతులా కనపడతారు....అందు చేత మా తెలంగాణా ఇస్తే...అందరికీ అమెరికా లాంటి ఒబామా ఆరోగ్య పెదకాలు ప్రవేశ పెడతాం...

ఒ.కృ: ఆగండి....ఇప్పుడే మాజీ వామ పక్ష పక్షపాతి, ప్రస్తుత అగమ్య శాఖా మంత్రి గారు ఫోన్ లైన్ లోకి వచ్చారు...మంత్రి గారూ...దీనిపై మీ అభిప్రాయం ఏమిటీ?

అ. మం (అరణ్య మంత్రి గారు): ఇలాంటి విషయాలలో నిగ్గు తేల్చడానికి మా అగమ్య శాఖ వారు ఒక యూతు నిర్ధారణ కమిటీ ని ఏర్పరచడానికి ఒక నిర్ణయం తీసుకుని, సోనియా గాంధీ గారికి అందజేశాం. ఆవిడ నాలుగైదేళ్ళలో స్పందించగానే, కమిటీ సభ్యులని నియమిస్తాం.

ఒ.కృ, గు.కం., ప.కం., మొత్తం అందరూ ఏక కంఠంతో : అప్పటికి రాహుల్ ముసలాడు అయిపోతాడు కదా...

అప్పటి దాకా గోళ్ళు గిల్లుకుంటున్న ఆ.ప.రం.కం గారు (ఆకుపచ్చ రంగు కండువా); అసలు సిసలు యూతు నేత మా జగనన్నని జైలులోనే ఉంచడానికి ఇది కాంగ్రెస్ పన్నిన పన్నాగమని స్పష్టంగా తెలుస్తూనే ఉంది అని మా నూతన యూతు నేత శర్మిల గారు నిన్ననే చిన్నపాలెం పాదయాత్రలో ప్రకటించారు అనే విషయాన్ని మీకు విన్నవిస్తున్నాను. ఈ విషయం పై నాయుడు గారిని అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టమని ఈ టీవీ చానెల్ మొహంగా చాలెంజ్ చేస్తున్నాను.

అప్పటి వరకూ చేతులు ముడుచుకుని కూచున్న ఏ జెండాపెండేరమూ లేని రా.వి: (రాజకీయ విశ్లేషకులు) చేతులు విడదీసి గాలిలోకి ఊపుతూ:

అంత వరకూ యూతు కి ప్రధాన మంత్రి అయే అవకాశం లేదా అన్నదే మనం చర్చించవలసిన విషయం....1928 లో జవహర్లాల్ నెహ్రూ గారు బ్రిటిష్ వారి హయాంలో ఆపద్ధర్మ ప్రధాన మంత్రి గానూ, 1961 లో అనుకుంటాను...కెన్నెడీ గారు అమెరికా అధ్యక్షుడి గా ఎన్నికైనప్పుడూ వాళ్ళు యూతు గానే దేశాన్ని ప్రభావితం చేశారు అనే మాట మనం ఇక్కడ గుర్తుపెట్టుకోవాలి.

ఒ.కృ: ఈ ఆసక్తికరమైన చర్చ కొనసాగించే ముందు ఒక చిన్న బ్రేక్ ...

నేను గమనించినదేమిటంటే,,,,ఆ రెండో చానెల్ లో కూడా ఆ కండువాలే మరొక రోజు అదే డ్యూటీ లో ఉంటారు. అదే టాపిక్ మీద అలాగే అరుస్తూ ఉంటారు. ఎవరూ, ఏదీ విశ్లేషించరు.

ఈ పై విధంగా ఒక చానెల్ లో మొదటి పది నిముషాలూ చూడగానే నాకు ఒక "అనుబూతు" కలిగింది. తెలుగు భాషలో యువత, యువతరం, యువతీయువకులు లాంటి మంచి పదాలు ఉన్నా, ప్రతీ వాడూ ఈ "యూతు" అనే మాట ఎందుకు వాడుతున్నారో నాకు అంతుపట్ట లేదు. ఆ రోజు నుంచీ నాకు "యూతు" అనే మాట విన్నప్పుడల్లా ఒళ్ళు కంపరం ఎత్తుతుంది. ఇక తెలుగు సినిమాల గురించి ఏ చానెల్ చూసినా...ప్రతీ చెత్త సినిమానీ "యూత్ ఓరియెంటెడ్" సినిమా గా రూపొందించినట్టే చెప్తారు. అంటే యువత అనగానే అశ్లీలంగా హీరో హీరోయిన్ల రొమాన్సూ, గేలన్ల కొద్దీ రక్తపాతమూ, మధ్యలో ఒక ముమైత్ ఖాన్ లేక మరొక కెవ్వు కేకా మాత్రమే యూత్ ఓరియెంటెడ్ అంటే!. ఓరి నాయనోయ్!

అప్పుడు నాకు తట్టిన ప్రశ్న... అసలు మన యూతుకి..బాభోయ్...క్షమించాలి...మన యువతకి తెలుగు సాహిత్యం మీద ఆసక్తి ఉన్నదా?...ఉన్నచో....ఏ స్థాయిలో ఉందో ఎవరికైనా తెలుసా? దీని గురించి ఆలోచిస్తూ ఉండగా...హాయిగా నిద్ర పట్టేసిన సమయంలో...."లే, లే....ఏమిటా కలవరింతలూ, యూతూ, గీతూ అనుకుంటూనూ? ఏ ఐశ్వర్య రాయ్ ఐన కల లోకి వచ్చిందంటే చంఫేస్తాను..లే, లే ...టెం.టైం అయిపోయింది "...అంటూ ప్రవేశించింది మా క్వీన్ విక్టోరియా. ఇక్కడ మా క్వీన్ విక్టోరియా గారి పవిత్ర భారత పతివ్రత ఆక్రోశం అర్థం చేసుకో గలను కానీ, ఏ పాపం తెలియని ఐశ్వర్యా రాయ్ చంపేస్తానూ అనడం మర్యాద కాదు అని నాకు అనిపించింది. తరవాత జరిగిన సంఘటన వలన టెం. టైం అంటే...అర్ధరాత్రి....టెంకి జెల్ల టైం అని మటుకు ఖచ్చితంగా తెలిసిపోయింది.

ఆ టెం టైం తరవాత తట్టిన యువ సాహిత్యం మీద ఆలోచనలకి కలిగించిన కార్యాచరణ రూపమే వచ్చే నెల..అనగా విజయ నామ ఉగాది పండగ ముందు వారం రోజుల పాటు ఏప్రిల్ 4 నుండి 10 వ తారీకు (2013) దాకా మేము హైదరాబాద్ లో నిర్వహిస్తున్న "మొట్టమొదటి యువతరం సాహిత్య సమ్మేళనం". ఈ జాతీయ సమ్మేళనం లో వేదిక పైన కేవలం యువతరం కవులు, రచయితలు, సాహిత్యాభిమానులూ, భాషాభిమానులూ మాత్రమే పాల్గొంటారు....అంటే 18-35 వయసులో ఉన్న వారు మాత్రమే వక్తలు. వక్తగా కాకపోయినా కేవలం యువతరం వారికోసమే నిర్వహించబడుతున్న ఈ సమ్మేళనానికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న యువతీయువకులనీ సాదరంగా ఆహ్వానిస్తున్నాం. పెద్దలంతా కూడా హాయిగా వచ్చి ఈ యువతరం సాహిత్య సంపదని కనీ, వినీ ఆనందించవచ్చును. ముఖ్యంగా తమ బ్లాగులూ, వెబ్ పత్రికల ద్వారా సాహిత్య పోషణ చేస్తున్న వారూ, ఇతర యువ సాహితీవేత్తలూ

వ్యక్తిగతంగా కలుసుకుని ఒక అద్వితీయ సాహిత్య వేదికని ఆవిష్కరించుకుని, నా బోటి "సీనియర్" గాళ్ళ గోలా, అప్రస్తుత ప్రసంగాలూ లేకుండా తమదే అయిన పద్ధతిలో, కాణీ ఖర్చు లేకుండా ఈ మహా సభలని విజయవంతం చేసుకోమని ఆహ్వానిస్తున్నాను. తెలుగు సాహిత్య చరిత్రలో ఈ యువతరం సాహిత్య సమ్మేళనానికి గల ప్రాధాన్యత గుర్తిస్తూ...ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ సాంస్కృతిక శాఖ వారు తమ సహకారాన్ని అందజేస్తున్నారు. పూర్తి వివరాలకు ఈ క్రింది బ్లాగ్ ని చూడండి. అలాగే, రాబోయే ఉగాది సందర్భంగా మేము నిర్వహిస్తున్న ఉత్తమ రచనల పోటీ ప్రకటన కూడా చూసి, ఉత్సాహంగా పాల్గొనమని కోరుతున్నాను.

మా బ్లాగ్: www.vangurifoundation.blogspot.com

●●●

COMMENTS

MORE DETAILS

**"మొట్టమొదటి యువతరం సాహిత్య సమ్మేళనం"**

**ఏప్రిల్ 4-10, 2013.**

**సమయ: 5:00 PM - 10 PM (ప్రతీ రోజు)**

**వేదిక: శ్రీ త్యాగరాజ గాన సభ, చిక్కడ్ పల్లి, హైదరాబాద్.**

ఆంధ్ర ప్రదేశ్ సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో, వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా వారు రాబోయే ఏప్రిల్ 4-10, 2013 తేదీలలో, వారం రోజుల పాటు ప్రతీ రోజూ సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 10 గంటల వరకూ హైదరాబాదు లో జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న "మొట్టమొదటి యువ తరం సాహిత్య సమ్మేళనం" మహాసభలకి అందరూ ఆహ్వానితులే.

కేవలం 18-35 సంవత్సరాల వయసు గల యువ రచయితలు, సాహితీవేత్తలూ మాత్రమే వేదికపై ప్రసంగించే ఈ సమ్మేళనం తెలుగు సాహిత్య చరిత్రలోనే మొట్టమొదటిది అని ఇప్పటికే అనేక పత్రికలూ, సాహితీవేత్తలూ అభిప్రాయపడుతున్నారు.

తెలుగు భాషా, సాహిత్యాల మనుగడకి దిశానిర్దేశం చేసే ఈ అద్వితీయమైన మహా సభల వివరాలను ప్రచారం చెయ్యమనీ, మాతో చేతులు కలిపి మా ప్రయత్నాలను సమర్థించమనీ అర్థిస్తున్నాం. మన సాహిత్య పురోగతిని సరి అయిన మార్గంలో నడిపించమని యువతరం వారిని కోరుతున్నాం. పెద్దలని అర్థిస్తున్నాం. తెలుగు భాషా, సాహిత్యాల భవిష్యత్తు ప్రధానంగా యువత భుజస్కంధాలపై ఉన్నదని మా అభిప్రాయం.

ప్రాచీన సాహిత్యం, హాస్య కవిత, స్వీయ రచనాపఠనం, ఆధునిక కథ, నవల, నాటకాలపై ప్రసంగాలు, ఆధునిక కవిత, అనువాద సాహిత్యం, జానపద సాహిత్యం, కళారూపాలు, లలిత సంగీతం, తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతుల పరిరక్షణ, సినిమాలు, ఇతర ప్రసారమాధ్యమాలలో తెలుగు భాష పాత్ర, యువతరం వారి పుస్తకావిష్కరణలు మొదలైనవి మేము స్థూలంగా ప్రతిపాదిస్తున్న ప్రసంగాంశాలు మరియు చర్చావేదికలు.

మీరు యువతరం సాహితీవేత్తలు/రచయితలు అయితే ..ఏడు రోజులు జరిగే ఈ సమ్మేళనంలో మీరూ, మీ మిత్రులూ ఒక రోజు కార్యక్రమం పూర్తిగా మీ అంతట మీరే ప్రణాళికా బద్ధంగా, మేము ప్రతిపాదించిన అంశాలే కాక, మీకు తోచిన సాహిత్యాంశాలపై నిర్వహించుకోదలిస్తే, అది మేము స్వాగతిస్తాం. వివరాలకు మమ్మల్ని సంప్రదించండి.

Last date to receive proposals and request for speaking opportunites is March 20, 2013.

For more details or participation, please contact

వంగూరి చిట్టెన్ రాజు
Houston, Texas, USA
Phone: 832 594 9054
E-mail: vangurifoundation@gmail.com

డా. తెన్నేటి సుధా దేవి
Hyderabad, A.P
Phone: 92465 77745
E-mail: sudhadevitenneti@gmail.com

## వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా

# 18వ ఉగాది ఉత్తమ రచనల పోటీ

### ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు రచయితలకు ఆహ్వానం

గత 17 సంవత్సరాల సంప్రదాయాన్ని పాటిస్తూ, రాబోయే "విజయ " నామ సంవత్సర ఉగాది (ఏప్రిలు 11, 2013) సందర్భంగా వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా వారు *18 వ ఉగాది ఉత్తమ రచనల పోటీ* నిర్వహిస్తున్నారు. భారత దేశంతో సహా అన్ని దేశాల తెలుగు రచయితలందరినీ ఈ పోటీలో ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చెయ్యమని కోరుతున్నాం.

ఈ 18 వ " విజయ " ఉగాది ఉత్తమ రచనల పోటీ విజేతలకి ప్రశంసాపత్రాలతో బాటు ఈ క్రింది విధంగా నగదు పారితోషికాలు ఇవ్వబడతాయి.

**ఉత్తమ కథానిక: (రెండు సమాన బహుమతులు) ఒక్కొక్కటీ: $116**

**ఉత్తమ కవిత: (రెండు సమాన బహుమతులు) ఒక్కొక్కటీ: $116**

అంతే కాక కథ, కవితలూ వ్రాద్దామని కుతూహలం ఉన్నా, చిన్న ప్రయత్నాలు చేసినా, ఏదో ఒక కారణం చేత తమ రచనలను ఎక్కడా ప్రచురించని సరి కొత్త రచయితలని ప్రోత్సహించే ఉద్దేశ్యంతో ఈ క్రింది ప్రక్రియలలో ప్రత్యేకమైన పోటీలు నిర్వహిస్తున్నాం. తరాల తారతమ్యం లేకుండా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న నూతన కథకులనూ, కవులనూ, కవయిత్రులనూ ఈ "పోటీ" లో పాల్గొనమని ఆహ్వానిస్తున్నాం.

**"నా మొట్ట మొదటి కథ": (రెండు సమాన బహుమతులు): ఒక్కొక్కటీ: $116**

**"నా మొట్టమొదటి కవిత": (రెండు సమాన బహుమతులు) ఒక్కొక్కటీ: $116**

## అన్ని పోటీలకీ ముఖ్య గమనికలు

- ఒకే రచయిత ఒక్కొక్క ప్రక్రియకూ ఒక ఎంట్రీ మాత్రమే పంపించవచ్చును. వ్రాత ప్రతిలో కథలు పదిహేను పేజీల లోపు, కవితలు ఐదు పేజీలు లోపుగా ఉండాలి.
- తమకు నచ్చిన ఇతివృత్తం రచయితలు ఎన్నుకోవచ్చును.
- రచయితల అముద్రిత స్వీయ రచనలు మాత్రమే పరిశీలనకు స్వీకరించబడతాయి. స్వంత బ్లాగులు, స్వంత వెబ్ సైట్స్ మొదలైన వాటిల్లో ప్రచురించుకున్న రచనలు పరిగణింపబడవు. ఈ మేరకు హామీ పత్రం రచనతో బాటు విధిగా జత పరచాలి. "మొట్టమొదటి కథ" మరియు "మొట్టమొదటి కవిత" పోటీ లో పాల్గొనే వారు తమ రచనలు మొట్ట మొదటి రచనలని హామీ పత్రంలో పేర్కొనాలి.
- బహుమతి పొందిన రచనలూ, ప్రచురణార్హమైన ఇతర రచనలు www.koumudi.net లోనూ, "రచన" మాస పత్రిక (హైదరాబాదు) లోనూ, ఇతర పత్రికలోనూ ఆయా సంపాదకుల వీలుని బట్టి, కేవలం వారి నిర్ణయానుగుణంగా మాత్రమే ప్రచురించబడతాయి.
- కాపీ రైట్స్ తమవే అయినా, విజేతల నిర్ణయం ప్రకటించే వరకూ (సుమారు ఏప్రిల్ 11, 2013) తమ ఎంట్రీలను రచయితలు ఇంకెక్కడా ప్రచురించ కూడదు.
- విజేతల ఎన్నిక లో న్యాయ నిర్ణేతలదీ, ఇతర విషయాలలో నిర్వాహకులదే తుది నిర్ణయం.

Last Date to receive entries is: ***March 20, 2013***

## How to send Entries

Preferred Method: Soft copies by e-mail (PDF or Gautami fonts in Unicode attachments preferred) to:

Sairacha2012@gmail.com and copy to
vangurifoundation@gmail.com

By Fax: 1-866 222 5301

For any additional details, please contact any of the following

Chitten Raju Vanguri
Phone: 832 594 9054
E-mail: vangurifoundation@gmail.com

Sai Rachakonda
Phone: 281 235 6641
E-mail: sairacha2012@gmail.com